మూసేసిన బడిని తిరిగి ప్రారంభించాలని ధర్నా



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మల్లారెడ్డిపేటలో మూసి వేసిన ప్రాథమిక పాఠశాలను తిరిగి పున ప్రారంభించాలని గ్రామస్తులు పాఠశాల ఎదుట ధర్నా చేశారు. వివరాలలోకి వెళ్తే.. విద్యార్థులు లేరనే కారణంతో మల్లారెడ్డిపేటలో పాఠశాలను మూసివేసి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అరవింద్‌ను బూసారెడ్డిపల్లిపై తాత్కాలిక సర్దుబాటు చేశారు. అయితే తమ గ్రామం నుండి సమీపంలోని మల్లికార్జునపల్లి వెళ్లాలంటే.. విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు ఆటోలలో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే మల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ

1



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 21 జూన్ 2023

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-ఝరాసంగం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని ప్రాథమిక పాఠశాలలో ఉన్నత ప్రమాణాలను మెరుగుపరిచేందుకు మన ఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొప్పన్‌పల్లిలో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ. 41.49 లక్షలతో ప్రాథమిక ఉన్నత పాఠశాలకు నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్, రాగి జావా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, ఎంపీటీసీ విజెందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, సొసైటీ చైర్మన్ గౌసోద్దిన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచయ్య స్వామి, జహీరాబాద్ ఏడిఏ బిక్షపతి, మండల ప్రత్యేక అధికారి జయదేవ్, ఎంపీడీవో సుజాత, ఉపాధ్యాయులు వినయ పాటిల్, నాయకులు ఎజాస్ బాబా, నర్సింలు పాటిల్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మన బడి పథకం ప్రవేశపెట్టారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉమావతి గోపాల్, ఎంపీటీసీ నాగజ్యోతి లక్ష్మణ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సరైన న్యాయం జరగాలి



నవతెలంగాణ-సదాశివపేట

కొల్కూరి బాధితులకు సరైన న్యాయం జరగాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఏ.నట్రాజ్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొల్కూర్‌లో ఈనెల 20న చేతబడి నెపంతో దళితులైన ముత్తంగి యాదయ్య అమృతమ్మ శామ్మలపై గ్రామా నికి చెందిన కొందరు దాడికి పాల్పడిన ఘటనపై మంగళవారం బీఎస్పీ బృందం విచారణ జరిపింది. అనంతరం నట్రాజ్ మాట్లాడుతూ.. దాడికి గురైన బాధిత ులకు పోలీసులు సరైన రక్షణ కల్పించకపోవడంతోనే.. వారు సొంత గ్రామం వదిలి బంధువుల ఇండ్లల్లో తలదాచుకునే పరిస్థితి దాపురించిందన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. పైగా నిందితులు యథేచ్ఛగా తిరుగుతూ తలదాచుకుంటున్న బాధితులను చంపేస్తామంటూ ఫోన్‌చేసి నేటికీ బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా నిందితులను పోలీసులు అరె స్ట్ చేయకపోవడం ఎంటని ప్రశ్నించారు. అధికారులు బాధితులకు తక్షణ సహా యం అందించి, రక్షణ కల్పించి వారిని స్వంత గ్రామానికి తీసుకురావాలని డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి పార్టీ తరపున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సంగారెడ్డి జిల్లా ఇంఛార్జి దప్పు ప్రేమ్ కుమార్, అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి డా.ముప్పారం ప్రకాశం, అధ్యక్షులు పల్లె కుమార్ గౌడ్, సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి దావీదు, అధ్య క్షులు వినోద్, నాయకులు పల్లె కిరణ్‌కుమార్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల బస్సు యాత్రను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

అర్హులైన వారికే డబుల్ బెడ్ రూములు ఇండ్లు, ఇళ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ.. జూన్ 18 నుండి 27 వరకు జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలోమండలంలోని తెర్పోల్ గ్రామంలో మంగళవారం కరపత్ర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కే.రాజయ్య మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం చూస్తుంటే పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతున్నదన్నారు. ప్రతీ పౌరుడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు, ఉండడానికి ఇల్లు కల్పించాలనే రాజ్యాంగం స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అరులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి.. బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. దీనికి తోడు స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి మూడు లక్షల ఆర్థిక సాయం ఇస్తామని గృహలక్ష్మి పథకం కూడా ప్రకటించారన్నారు. కానీ ఇవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. వీటి అమలు కోసం ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 25న సంగారెడ్డి జిల్లా కేంద్రానికి వస్తుందన్నారు. కాబట్టి అందరూ భాగస్వాములమై ఈ యాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేశం, కెవిపిఎస్ నాయకులు మధుకర్, ఆంజనేయులు, రాములు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జంగమ సమాజం నూతన అధ్యక్ష,కార్యదర్శులకు సన్మానం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ తాలుకా జంగమ సమాజం నూతన అధ్యక్షులుగా మఠం శ్రీనివాస్ స్వామి (మల్చెల్మా గ్రామం), ప్రధాన కార్యదర్శిగా శరణయ్య స్వామి (మామిడ్గి గ్రామం),పట్టణ జంగమ సమాజం అధ్యక్షులుగా మడపతి శివకుమార్ స్వామి, పట్టణ యూత్ అధ్యక్షులుగా విరేశ్ స్వామి, సలహాదారులుగా నరేష్ స్వామిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డీసీసీబీ మాజీ చేర్మెన్ యం.జైపాల్ రెడ్డి, టీపీసీసీ నాయకులు వై.నరోత్తం, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు, శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యం. జైపాల్ రెడ్డి, వై.నరోత్తం మాట్లాడుతూ.. జంగమ సమాజం సమస్యలను పరిష్కరిస్తు సమాజం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాజు స్వామి మాట్లాడుతూ.. ఎంతో అభిమానంతో తమను సత్కరించడం సంతోషకరమని ఎల్లావేళలా వారి అండ దండలు తమపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లా ప్రతాప్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షులు పి.నాగిశెట్టి, సర్పంచ్ లు పాండురంగారెడ్డి, నవాజ్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, మాజీ సర్పంచ్ శంకర్,మాజీ కౌన్సిలర్ సునీల్ కుమార్,విష్ణువర్ధన్ రెడ్డి,రాజు స్వామి, రాజేశ్వర్, కార్తీక్ రెడ్డి, రాజు నాయక్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యా దినోత్సవం



నవతెలంగాణ-పుల్కల్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో మంగళవారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకున ఉదయం 8 గంటలకు పుల్కల్ మండల కేంద్రంలోని సింగూరు గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పుల్కల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమారు రెండు కిలోమీటర్ల మేర బ్యాండుతో భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం గ్రామ అంబేద్కర్ చౌక్ వద్ద విద్యార్థులంతా కలిసి మానవహారంగా ఏర్పడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నవతెలంగాణ-హత్నూర

పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సీనియర్ జర్నలిస్ట్, గుండ్లమాచునూర్ గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యులు బేగరి శ్రీహరి అన్నారు. మండల పరిధిలోని గుండ్ల మాచునూర్ మోడల్ స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి ఆలుగుల్ల నీతీష్ కుమార్ మండల టాపర్‌గా నిలవడంతో మంగళవారం రూ.5116 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే పాఠశాలలు కూడా ప్రైవేటు పాఠశాలలకు దీపికా పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. పదవ తరగతిలో మండల టాపరుగా నిలిచిన ఇద్దరు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన వారు కావడం గర్వకారణం అన్నారు. సందర్భంగా దశాబ్ద కాలంగా నూరు శాతం ఫలితాలు సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జయంతి శశిధర్ రెడ్డి, ఉపసర్పంచ్ మన్నె శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీ లక్ష్మి గ్రామ కార్యదర్శి రమణారెడ్డి, నాయకులు జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ పరిరక్షణ కోసం

అంగన్‌వాడీల సమరం

- 9 నుంచి 13 వరకు సర్వేలు..15న వినతి పత్రాలు
- 16 నుంచి జీపు జాతాల పర్యటన
- కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, ప్రధాన సమస్యల పరిష్కారం కోసం పోరాటం
- జులై 10న ఆలిండియా డిమాండ్స్ డే
- ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జీపుజాతా పర్యటన

ఐసీడీఎస్ పరిరక్షణ, అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనాలు, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, గ్రాట్యుటీ వంటి డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమరం సాగిస్తున్నారు. సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యా ప్తంగా సర్వేలు, వినతిపత్రాలివ్వడం, జీపుజాతాల వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల సమస్యల్ని పరిష్కరించడంలో విఫలం చెందాయి. పోరాడితే తప్ప తమ గోడును పట్టించుకునే పరిస్థితుల్లో పాలకుల్లేకపోవడంతో అంగన్‌వాడీలు సమరశంఖం పూరించారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్యతలు చూస్తున్న టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనాల్లేవు. కనీస సదుపాయాల కల్పనలోనూ పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వేలాది అంగన్‌వాడీ సెంటర్లలో లక్షలాది మంది గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు విద్య, వైద్య పరమైన సేలందిస్తున్నారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు సాగించారు. పోరాటాల వత్తిడితో కొన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చాయి. సుప్రీం కోర్టు సైతం అంగన్‌వాడీలకు దక్కాల్సిన గ్రాట్యుటీ ఇవ్వాలని చెప్పినా ఇంత వరకు ఇవ్వని పరిస్థితి ఉంది. దీంతో పాలకుల మెడలు వంచేందుకు అంగన్‌వాడీలు పోరు బాట పట్టారు.

ప్రధాన సమస్యలు..

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేస్తోంది. దేశ వ్యాప్తంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా లక్షలాది అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ వేలాది సెంటర్లు నడుస్తున్నాయి. ఐసీడీఎస్‌కు ఏటేటా బడ్జెట్ కుదించడం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను దెబ్బతీయాలనే కుట్రను పసిగట్టిన అంగన్‌వాడీ యూనియన్ ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా పెట్టే బడ్జెట్‌లో నిధులు పెంచాలని కోరుతున్నారు. అదే విధంగా ఐసీడీఎస్‌కు ప్రమాదకరమైన 2020 నూతన విద్యా చట్టాన్ని రద్దు చేయాలని కోరుతున్నారు. నూతన విద్యా హక్కు చట్టంలో అంగన్‌వాడీలను బలహీన పర్చే కుట్ర దాగి ఉంది. 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు కల్పించాలని సిఫారసు చేసినా అవి అమలు కావడంలేదు. వాటిని అమలు చేయాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేస్తున్నారు. ఆ సిఫారసుల మేరకు అంగన్‌వాడీలకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అంగన్‌వాడీలు అనేక పోరాటాలు చేసిన ఫలితంగా 2018లో టీచర్లకు రూ.1500, హెల్పర్లకు రూ.750, మినీ సెంటర్స్ వర్కర్లకు రూ.1250 చొప్పున వేతనాలను కేంద్రం పెంచింది. వేతనాలు పెంచి కేంద్ర ప్రభుత్వం తన వాటా బడ్జెట్ 40 శాతంకు తగ్గించడంతో రాష్ట్ర ప్రభుత్వం వాటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతోంది. కేంద్రం బడ్జెట్‌ను తగ్గించడం వల్ల వేతనాలతో పాటు ఐసీడీఎస్ సేవల్లో కూడా కోత పడుతున్న పరిస్థితి ఉంది. పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగులకు భద్రత వంటి సదుపాయాలు కల్పించాలని పోరాడుతున్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీపుజాతాల సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



కలెక్టరేట్ ఎదుట ఇటీవలే అంగన్వాడీల ధర్నా..

వివిధ రూపాల్లో ఆందోళనలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చేందుకు అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ నెల 9 నుంచి 13 వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరిగిన పనిభారం, ఇతర సమస్యలపై సర్వే నిర్వహించారు. ఆ సర్వేలో వచ్చిన సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 15న అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. పోరాటాన్ని రాష్ట్ర వ్యాప్తం చేసేందుకు ఈ నెల 16 నుంచి జీపజాతా చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమైన జీపుజాత పలు జిల్లాల్లో పర్యటిస్తుంది. మంగళవారం సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో జీపుజాత కొనసాగింది. బుధవారం ఉదయం 10 గంటలకు సంగారెడ్డి జిల్లా కేంద్రానికి జీపుజాత రానుంది. స్థానిక పీఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసే అంగన్‌వాడీల సభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ ఇతర నాయకులు ప్రసంగిస్తారు.

అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం



అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కేంద్రం ఐసీడీఎస్‌కు బడ్జెట్‌ను కోత పెడుతుంది. వేతనాలు పెంచినా కేంద్రం వాటా నిధులివ్వకపోవడంతో రాష్ట్రం అట్టి డబ్బుల్ని ఇవ్వడం వీలుకాదని తప్పించుకుంటుంది. రెండు ప్రభుత్వాలు కూడా మొండి వైఖరి అనుసరిస్తున్నాయి. కనీస వేతనం ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాల్సి ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. చివరికి సుప్రీం కోర్టు తీర్పు చెప్పి ఏడాది గడుస్తున్నా గ్రాట్యుటీ ఇవ్వడంలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యంగా పోరాడడం ద్వారానే ప్రభుత్వాలపై వత్తిడీ తెచ్చి సమస్యల్ని పరిష్కరించుకునే అవకాశముంది.

– జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలి

- కోల్కూరు బాధితులకు న్యాయం చేయకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

చేతబడి, బాణామతి మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలని.. కోల్కూర్ బాధితులకు న్యాయం చేయకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, భీమ్ ఆర్మీ సోల్జర్స్ నాయకులు పల్లనూరు శేఖర్, లంబాడి హక్కుల సంఘం జిల్లా నాయకులు ప్రకాష్ రాథోడ్‌లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు కోల్కూర్ బాధితులతో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ.. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని.. గ్రామంలో ప్రజలను చైతన్య పర్చేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సదాశివపేట్ తాహసిల్దార్‌ని ఫోన్లో ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సామాజిక ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఉమ్మడి జిల్లాలో మూఢనమ్మకాల పేరుతో చేతబడి, బాణామతి దాడులు, దౌర్జన్యాలు, హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వీటిని అరికట్టేందుకు అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు. మూఢనమ్మకాలు నిర్మూలించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న సదాశివపేట మండలం కోల్కూర్ గ్రామంలో చేతబడి బాణామతి చేస్తున్నారనే నెపంతో ముగ్గురిని 6 గంటల పాటు చెట్టుకు కట్టేసి వేలాడదీసి ఇష్టానుసారంగా కొట్టారన్నారు. ఈ ఘటన అందరి ముందే బహిరంగంగా జరిగినా ఎవరూ కూడా స్పందించకపోవడం దారుణమన్నారు. బాధితులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వేరే ఊరుకు వెళ్లి తలదాచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో పాల్గొన్న వారందరినీ వదిలేసి.. కొందరి పైనే కేసులు నమోదు చేశారన్నారు. ఈ ఘటనకు కారకులైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ జిల్లా కమిటీ సభ్యులు దాస్, సమతా సైనిక్ దళ్ నాయకులు బస్వరాజ్, అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి ప్రవీణ్, దళిత సంఘాల నాయకులు గౌడిచర్ల నాగరాజు, పద్మారావు,గిరిజన సంఘం నాయకులు సురేష్ నాయక్, బాధితులు ముత్తంగి యాదయ్య, ముత్తంగి, అమృతమ్మ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాంటిదని మాజీ కౌన్సిలర్ రామారావు కిరణ్ అన్నారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంజోల్ గ్రామానికి చెందిన ఆశం, రహీమ దంపతులకు 15 రోజుల క్రితం హైదరాబాద్ లోని ఆసుపత్రిలో మగ శిశువు జన్మించింది. ఆ శిశువుకు గుండె నరాలకు సంబంధించి శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. ఈ చికిత్సకు సుమారు 1 లక్ష 50 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో వారు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం కోసం బీఆర్ఎస్ నాయకుడు నామారవి కిరణ్‌ను సంప్రదించగా.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక లక్ష రూపాయలను మంజూరు చేయించారు. ఆ ఎల్‌ఓసిని హైదరాబాద్లోని ఆసుపత్రికి వెళ్లి అందజేశారు. ఆపదలో తమ శిశువుకు అండగా నిలిచినందుకు బాధిత కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

ఇద్దరు చిన్నారులతో వివాహిత ఆత్మహత్య

అప్పుల బాధ తాళలేక వారం క్రితం పురుగుల మందు తాగిన భర్త

- అతడి ఆరోగ్య పరిస్థితి విషమిస్తుండడంతో.. మనస్తాపంతో భార్య అఘాయిత్యం
- నాలుగేండ్ల లోపున్న ఇద్దరు పిల్లలూ మృతి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

అప్పుల బాధలు తాళలేక భర్త వారం రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం చేయగా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడి పరిస్థితి రోజురోజుకూ విషమిస్తున్నది. దీంతో ఓ వైపు భవిష్యత్ ఆందోళన, మరోవైపు భర్త పరిస్థితి చూసి మనస్తాపం చెందిన ఓ వివాహిత నాలుగేండ్ల లోపు ఉన్న ఇద్దరి పిల్లలతో సహా కొంటూర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నది. మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి(28)కి, రామాయంపేట మండలం అక్కన్నపేటకు చెందిన ఎల్లంతో కొన్నేండ్ల క్రితం వివాహం జరిగింది. వారికి శరణ్య (4), చిన్నారి (3) అనే కుమార్తెలు ఉన్నారు. అయితే అప్పుల బాధ తాళలేక వారం రోజుల క్రితం భర్త ఎల్లం విషం తాగి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా.. మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో ఉన్న తన భర్తను చూసి లక్ష్మి తీవ్ర మనస్థాపానికి గురైంది. దీంతో అతని పరిస్థితి రోజురోజుకు విషమించడంతో భవిష్యత్తుపై ఆందోళన చెందింది. ఆసుపత్రి ఖర్చులు కూడా భారంగా మారుతుండడంతో జీవితంపై విరక్తి చెంది తన ఇద్దరు చిన్నారులను తీసుకొని కొంటూర్ చెరువలో దూకింది. విషయాన్ని గమనించిన స్థానికులు కాపాడే ప్రయత్నం చేసినా.. అప్పటికే ముగ్గురు మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులను ఓదార్చారు.

శరవేగంగా సీఎం సభ ఏర్పాట్లు

- పరిశీలించిన టీఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలో ఈనెల 22న ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా నిర్వహించ తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శంకుస్థాపన, సభా ప్రాంగణ ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం టిఎస్ఎంఎస్ఐడిసి చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. సభ వేదికతో పాటు, ప్రజల గ్యాలరీ, పార్కింగ్, బందోబస్తు, వివిధ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సభకు 30 వేలకు పైగా ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. బుధవారం సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల కల సాకారం కానున్న నేపథ్యంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బావల చేతిలో బామ్మర్ది హత్య..?



నవతెలంగాణ- కొల్చారం

ముగ్గురు బావల చేతిలో బామ్మర్ది హత్యకు గురైన ఘటన కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అప్పాజీపల్లి గ్రామానికి చెందిన పోచమ్మకు ముగ్గురు కూతుళ్లు, కుమారుడు కొంగోటి శేఖర్(25) ఉన్నారు. మూడేండ్ల క్రితమే ఆమె భర్త మృతి చెందాడు. కాగా శేఖర్‌కు గ్రామ శివారులో రెండు ఎకరాలు, ఏడుపాయల టేకుల గడ్డ ప్రాంతంలో మరో రెండెకరాలు వ్యవసాయ పొలం ఉండగా, ఇటీవల రూ.20 లక్షలతో అప్పాజీపల్లి గ్రామంలో ఇంటి నిర్మాణం చేపట్టాడు.అయితే తల్లి పోచవ్వతో శేఖర్‌కు గత కొన్నిరోజులుగా ఆస్తి తగాదాలతో నిత్యం గొడవలు జరుగుతున్నాయి. ఇటీవలే మరోమారు గొడవ కావడంతో పోచమ్మ తన కూతుర్ల వద్దకు వెళ్ళి కొన్ని రోజులుగా అక్కడే ఉంటున్నది. ఈ విషయమై మంగళవారం కూతుళ్లు, అల్లుళ్లతో అప్పాజీపల్లికి వచ్చిన పోచమ్మ ఎవరికి తెలియకుండా కొడుకుతో ఇంట్లోనే గొడవ పడింది. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన బావలు బామర్ది శేఖర్‌ను కర్రలతో కొడుతుండడం గ్రామస్తులు గమనించారు. ఈ విషయమై కొందరు అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే శేఖర్ మృతి చెందాడు. ఈ సమాచారం అందుకున్న మెదక్ డిఎస్పి సైదులు, రూరల్ సీఐ విజయ్, కొల్చారం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ లు ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం ఆధారంగా మృతిని ఇంటిని గాలింపు చేపట్టగా ఇంట్లో ఓ చోట రక్తపు మరికలతో కూడిన బట్టలు దొరకడంతో హత్యగా అనుమానించి కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు.

మన ఊరు-మన బడితో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి



నవతెలంగాణ-రాయికోడ్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రాయికోడ్ మండలంలోని రాయిపల్లి, నాగన్‌పల్లిలో నిర్మించిన పాఠశాల నూతన భవనాలను ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం మన ఊరు-మన బడితో స్కూళ్ళ ఆధునీకరణ, మౌలిక సదుపాయాల కల్పన చేపట్టిందన్నారు. మంచి నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్స్, విద్యుదీకరణ, కొత్త క్లాస్ రూమ్స్, డిజిటల్ విద్యను ఏర్పాటు చేసిందన్నారు. అదే విధంగా గ్రామాల్లో అభివృద్ధి కోసం ఒక్కో గ్రామానికి రూ.40 లక్షల నుండి కోటి రూపాయల వరకు నిధులు కేటాయించామన్నారు. గ్రామాలు సీసీ రోడ్లతో కలకళలాడుతున్నాయన్నారు. రాయికోడ్ మండలంలోని రాయిపల్లి, నాగన్‌పల్లి మారుమూల గ్రామాలకు ఎంతో దూరం నుంచి వచ్చి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. నాగన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు యూసుఫ్ 13 ఏండ్లుగా ఒకే పాఠశాలలో పని చేసి విద్యార్థులను తీర్చిదిద్దినందుకు హెచ్‌ఎం యూసుఫ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. అంతకు ముందు పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన పలు ఫలకార్డులను తిలకించారు. విదార్థులతో కలిసి బెంచిలపై కూర్చొని సంభాషించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ప్రత్యేక అధికారి జగదీశ్వర్, ఎం.ఈ.ఓ శ్రీనివాస్, జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, ఎంపిపి మమత అశోక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బస్వరాజు పాటిల్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, ఆత్మ చైర్మన్ విట్టల్, ప్రధాన కార్యదర్శి శంకర్, వరం ఉపాధ్యక్షుడు తుకారం, ఏఎంసి వైస్ చైర్మన్ మారుతీ, రాయిపల్లి సర్పంచ్ నర్సమ్మ అడివయ్య, నాగన్‌పల్లి సర్పంచ్ మహిపల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-పుల్కల్

సంగారెడ్డి నుంచి నాందేడ్ వైపు ఓ లారీలో పీడీఎస్ రైస్‌ను అక్రమంగా తరలిస్తుండగా పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని తార్డన్‌పల్లి టోల్ ప్లాజా పుల్కల్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సమాచారాన్ని సివిల్ సప్లయి అందించగా వారు అక్కడికి వచ్చి లారీని అదుపులోకి తీసుకున్నారు. పంచనామా నిర్వహించి పుల్కల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆ లారీపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పుల్కల్ ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై అన్నారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి



నవతెలంగాణ-వెల్దుర్తి

పాత కక్షలతో ఓ వ్యక్తిపై దాడి చేసిన తీవ్రంగా గాయపర్చిన ఘటన మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామ పరిసరాల్లో సోమవారం రాత్రి జరిగింది. చేగుంట ఎస్సై ప్రకాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మారం గ్రామానికి చెందిన కంపే సిద్ది రాములుకు చెందిన ట్రాక్టర్ 10 గంటల సమయంలో దున్నడానికి వెళ్తుండగా.. మట్టెల మల్లేశం అతని తండ్రి మట్టెల శంకర్ వాళ్ల పొలం నుండి ట్రాక్టర్ వెళుతుండగా అడ్డగించారు. తమ పొలం నుంచి ఎందుకు వెళుతున్నావు అని ప్రశ్నించారు. అంతేకాకుండా పాత కక్షలతో కోపోద్రికులై సిద్దిరాములుపై దాడి చేశారు. దీంతో సిద్దిరాములు తలకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా బాధితుడిని అదే రాత్రి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం సిద్దిరాములు కుటుంబీకులు చేగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ప్రకాష్ గౌడ్ తెలిపారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
బుధవారం 21 జూన్ 2023

గీతంలో స్మార్ట్ ఐడియాథాన్ -2023

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వెంచర్ డెవలప్మెంట్ కేంద్రం (వీడీసీ) ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఐడియా పిచింగ్ పోటీ 'స్మార్ట్ ఐడియాథాన్ -2023'ని ఆగస్టు 24-25 తేదీల్లో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. స్టార్టప్ ఇండియా, నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీల సంయుక్త సౌజన్యంతో దీనిని నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక ఆవిష్కరణల ద్వారా స్థిరమైన, స్థితిస్థాపకంగా ఉండే కమ్యూనిటీలను నిర్మించడంలో సహాయపడే స్టార్టప్‌లలో పనిచేయడానికి విద్యా ర్థులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశంగా వారు పేర్కొన్నారు. ఇందులో ఎంపికైన వారికి బూట్ క్యాంపులు, శిక్షణ శిబిరాలను నిర్వహించి, వారి ఆలోచనలను చక్కగా తీర్చిదిద్దేందుకు గాను అంతర్జాతీయంగా శిక్షణ పొందిన వెంచర్ కోచ్ ల ద్వారా కోచింగ్ ఇస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం https://smartideathon.gitam.edu సందర్శించాలని, smartideathon@gitam.edu ఈ-మెయిల్ చేయాలని, లేదా https://rb.gy/308bpను క్లిక్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

జహీరాబాద్‌కు హరిత రత్న అవార్డు పట్ల ఎమ్మెల్యే హర్షం

నవతెలంగాణ-జహీరాబాద్



ఎక్కడైతే సమిష్టి కృషితో అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తాయో అవార్డులు అక్కడికి నడుచుకుంటూ వస్తాయని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. జహీరాబాద్ మునిసిపాల్టీకి రాష్ట్ర స్థాయి హరిత రత్న అవా ర్డు రావడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డిని శాలువాతో సత్కరి ంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్ర మం లో ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. అభివృద్ధికి, సంక్షేమ పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కొరత లేకుండా నిధులను కేటాయిస్తున్నదన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి కొన్ని రోజుల్లోనే జహీరా బాద్ ప్రజల మన్ననలు పొందగలిగినారన్నారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తే ఇంకా ఉత్తమమైన ఎన్నో అవార్డులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ప్రత్యేకాధికారి జయదేవ్, ఆత్మకమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు అందోల్ క్రీడాకారులు

నవతెలంగాణ-జోగిపేట





ఈనెల 17,18 తేదీల్లో రంగారెడ్డి జిల్లా పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన 5వ జూనియర్ టార్గెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సంగారెడ్డి జిల్లా జట్టు ఫైనల్‌లో ఓడి ద్వితీయ స్థానంతో వెండి పతకం సాధించినట్టు అసోసియేషన్ అధ్యక్షుడు సేనాపతి తెలిపారు. తదనంతరం గెలిచిన జట్టు క్రీడాకారులకు అందో ల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ సమన్వయకర్త మధుసుధన్ రెడ్డి అండ్ మున్సిపల్ కౌన్సిలర్ భవానీ నాగ రత్నం గౌడ్ శాలువాతో సన్మానించి అభినందించారు. అయితే అందోల్ గ్రామానికి చెందిన విష్ణు (16), సాయి దీపక్ (17)లు జిల్లా జట్టు తరుపున పోటీలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. దీంతో ఈ ఇద్దరు క్రీడాకారులు జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్టు స్థానిక జెడ్పీహెచ్ఎస్ పీఈటీ శీనివాసులు తెలిపారు. వీరు ఈనెల 25 నుంచి 28 వరకు హర్యానా రాష్ట్రంలో జరిగే జూనియర్ జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని.. అక్కడ విజయం సాధించి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పలువురు గ్రామ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు అల్ ది బెస్ట్ చెప్తూ అభినందించారు.



కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

నవతెలంగాణ-సదాశివపేట

పెరిగిన ధరలకు అనుగుణంగా కాంట్రాక్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని.. కార్మికులందరికీ బోనస్, చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ ఆఫీసులో మంగళవారం ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 73 రకాల షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల జీవోలు సవరించక ఏండ్లు అవుతున్నదన్నారు. పదేండ్ల క్రితం వచ్చిన వేతనం తో.. నేడు కూడా పని చేయాల్సి వస్తోందన్నారు. కానీ మార్కె ట్‌లో నిత్యవసర సరుకులు విపరీతంగా పెరగడంతో.. కారి ్మకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సదాశి వపేట పారిశ్రామిక ప్రాంతంలో రానే కంపెనీ, ప్రిన్స్ పరిశ్ర ామ, సెక్యూరి పరిశ్రమలో తక్కువ జీతాలు ఇచ్చి కార్మికులతో పనులు చేయించుకుంటున్నారన్నారు. కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడం లేదన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, చట్టపరమైన సౌకర్యాలు ఈ కంపెనీలో అమలు కావడం లేదన్నారు. తక్షణమే కార్మికులకు అందరికీ చట్టపరమైన సౌకర్యాలు ఇవ్వాలని.. లేని ఎడల భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్ మల్లేశం, శ్రీనివాస్, మోహన్, నాయుడు, రవి, దత్తు, రాజు తదితరులు పాల్గొన్నారు.



రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని.. పెంచిన పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో అడ్డాల దగ్గర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.యాదగిరి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన మోటార్ వాహన చట్టం 2019 అమలుతో రవాణ రంగ కార్మికులపై అధిక భారాలు పడుతున్నాయన్నారు. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో వారు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రమాదాలను అరికట్టామని బూటకం ప్రచారాలు చేస్తూ డ్రైవర్ల పై భారీ జరిమానాలు విధించడం, జైలు, శిక్షకు పూనుకోవడం అన్యాయమన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేయకూర్చడానికి ఈ విధంగా బిజెపి ప్రభుత్వం రవాణా రంగ కార్మికులపై, ప్రజలపై భారాలు వేయడం అత్యంత దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి రవాణ రంగ కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా రంగ కార్మికులు, ఆజం ముక్రం జాంగిర్, కాజా, మల్లేష్ రాజు, జమీల్ తదితరులు పాల్గొన్నారు.



కాసాలలో పబ్లిక్ రీడింగ్ రూమ్ ప్రారంభం

నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని కాసాల గ్రామంలో పబ్లిక్ రీడింగ్ రూమ్‌ను స్థానిక ఎంపీటీసీ బైసాని విజయలక్ష్మి వెంకటేశం గుప్తా చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ, లైబ్రరీ నిర్వాహకులు అందోల్ ఆమదయ్యలు మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న యువతకు అందుబాటులో పబ్లిక్ రీడింగ్ రూమ్ ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ప్రతిపాదన గ్రామంలో పబ్లిక్ రీడింగ్ రూమ్ ఆరంభించినట్టు చెప్పారు. సమాజంలో పుస్తకాలు, పత్రికలు చదివి సాంస్కృతిని పెంచడంతోపాటు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు యువకులకు సహకారం అందించే లక్ష్యంతో పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ బక్క రవి, వార్డు మెంబర్ బక్క మహేష్, యువకులు శ్రీశైలం, నాగేష్, కోటం రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలోని మెటల్‌కుంట గ్రామంలో మండల యూత్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, యువకులు కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని తిరుపతి రెడ్డి అన్నారు. ఈ వేడుకల్లో మాణిక్ రెడ్డి, నరేందర్, మహేందర్ రెడ్డి, చిన్న, శేఖర్ తదితరులున్నారు.

ఘనంగా విద్యా దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగుర వేసి.. పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జహీరాబాద్, న్యాల్కల్ మండలాలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొన్నారు. మన ఊరు-మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు అందజేశారు.


జహీరాబాద్


న్యాల్‌కల్


రామచంద్రాపురం


జహీరాబాద్


న్యాల్‌కల్


వట్‌పల్లి


జిన్నారం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం, గుల్షన్‌నగర్ కాలనీలో నిర్వహించిన విద్యా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొన్నారు. అనంతరం మన బస్తీ-మనబడి కార్యక్రమంలో భాగంగా రూ.26.06 లక్షల ఎంఎంబి నిధులతో నిర్మించిన మండల ప్రజా పరిషత్ పాఠశాలను ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ సారథ్యంలో నేడు ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ వచ్చిందన్నారు. మనబస్తీ - మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పాఠశాలల సుందరీకరణ, మరత్తులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదన్నారు. అనంతరం నూతన పాఠశాల యూనిఫాం మరియు నోట్ బుక్కులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్ జయదేవ్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహియుద్దీన్, ఇప్పేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ దాసరి మచ్చేందర్, బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ జాకీర్, మొహమ్మద్ సిరాజ్, కళ్లెం చంద్రయ్య, టేకుమట్ల గణేష్ కళ్లెం రవి, ఎండీ ఇస్మాయిల్, ఎండీ నజీర్ బాబు, కళ్లెం శివ, అధికారులు ఎఇ పిఆర్ కోటేశ్వర్ రావు, ఎంఇవో, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ మండలంలోని రాయిపల్లి డి గ్రామంలో విద్యా దినోత్సవం సందర్భంగా చదువు ప్రాముఖ్యత పై ర్యాలీ నిర్వహించి అవగాహన కలిపించారు. జాతీయ జండా అవిష్కరించి ఉత్తమ విద్యార్తులను, పాఠశాల షానిటరి సిబ్బంది, దాతలను పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠ్య పుస్తకాలు, యూని ఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుక్కమ్మ, గ్రామ ప్రత్యేక అధికారి ప్రదీప్ కుమార్, హెడ్ మాస్టర్ మారుతి, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మెన్ మమత ప్రభాకర్, అంగన్‌వాడీ టీచర్ మల్లమ్మ, విజయకుమారి, మనేమ్మ, జగుపటేల్, జైరాజ్, అనంత్ రామ్, నాగేశ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవం(చదువుల పండుగ) సందర్భంగా పాఠశాలలో పతాకావిష్కరణ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ వెంకటయ్య బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వెంకటయ్య మాట్లాడుతూ.. ఈ విధమైన కార్యక్రమాలు విద్యా ర్థులలో నైపుణ్యాన్ని పెంపొంది ంచేందుకు ఉపయోగపడుతాయన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని కల్‌బేమల్ గ్రామంలో మన ఊరు- మన బడి కింద ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులను ఎమ్మెల్యే మాణిక్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రార ంభించారు. కల్‌బేమల్ అధ్యక్షతన జరిగిన మన ఊరు - మన బడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెఏల్య హాజరు కాగా.. గజమాలతో, శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ఊరు - మనబడి కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేటు స్థాయి విద్యను సీఎం కేసీఆర్ అందిస్తున్నారన్నారు. విద్యార్థులకు రాగి జావను కూడా అందించడానికి సీఎం నిర్ణయం తీసుకున్నార న్నా రు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందజేశారు.

గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ వినతి..

కాగా గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యేకు సర్పంచ్ వినతి పత్రం అందించాడు. కలెబేమల్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు వేయాలని విన్నవించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలోని ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ఎస్‌డిఎఫ్ రూ.52 కోట్ల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జయదేవ్, ఎంపీడీఓ వెంకటరెడ్డి, ఎంఈఓ మారుతి రాథోడ్, హెచ్ఎం చంద్రకాంత్‌రావు, కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహీం, సర్పంచులు, నాయకులు నిరంజన్‌రెడ్డి, చంద్రప్ప, పీటర్, ఇమ్రాన్, వినోద్, ఉపాధ్యా యులు పాండయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

న్యాల్కల్ మండల పరిధిలోని ముంగి, మెటల్‌కుంట, చీకుర్తి, రేజింతల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు కలిసి జెండాలు ఎగురవేసి.. గ్రామ వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. అనంతరం విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. మెటల్‌కుంట పాఠ శాలలో విద్యార్థులు సాంస్కృతిక ఆటపాటలతో కార్యక్రమాలతో ఆకట్టుకున్నాయి. చీకుర్తి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో మొదటి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి సింహాద్రి, రెండో ఉత్తీర్ణత గోదావరి విద్యార్థులకు గ్రామ బీఆర్ఎస్ నాయకులు భూమారెడ్డి రూ.2000, రూ.1000 నగదును బహుమతిగా ఇచ్చారు. పాఠశాలలో ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఆయా పాఠశాలల్లో నాయకులు సర్పంచులు అనిత, పీటర్, మెటల్ కుంట హెచ్ఎం ప్రభాకర్ రావు, సుభాష్ చందర్, హేమంత్, ముంగి శ్రీనివాస్‌రెడ్డి, భూమారెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతినగర్ మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేష్, సింధు ఆదర్శ రెడ్డి మరియు చైర్మన్ లలితా సోమిరెడ్డిలు పాల్గొన్నారు. పాఠశాలలో విద్యా జెండా ఎగుర వేసి, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను,యూనిఫామ్ లను అందచేసి అనంతరం ప్రముఖులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తదనంతరం, కస్తూర్బా విద్యాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా వందన కార్యక్రమం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, ఉప సర్పంచ్ సంజీవులు,వార్డ్ మెంబర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,నరేష్ కుమార్ కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ కవితల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జండా వందనం కార్యక్రమం నేపథ్యంలో విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని విశేషంగా అలరించాయి. జిన్నారం ప్రతిభా విద్యా నికేతన్ హైస్కూల్లో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. అంతకు ముందు గ్రామ వీధుల గుండా విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. పోతుల బొగుడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లిక అధ్యక్షతన ఊరేగింపు చేపట్టి.. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థిని విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్‌తో పాటు బట్టలను పంపిణీ చేశారు. విద్యార్థులు కాళ్లకు గజ్జలు కట్టి ఆటపాటలు, నృత్యాలు చేపట్టడం పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు, ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, సర్పంచులు, కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు



నవతెలంగాణ-జిన్నారం

ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మన బడి పథకం ప్రవేశపెట్టారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం నల్తూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి పథకం ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ శరత్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నలుపు గ్రామస్తులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, ఇతర అధికార బృందానికి ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిఆర్‌డిఎపిడి శ్రీనివాసరావు, సర్పంచ్ జనార్ధన్, బీఆర్ఎస్ రాష్ట్ర వెంకటేష్ గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నల్తూర్ గ్రామ పంచాయితీ పాలకవర్గం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూర్ డబుల్ ఇండ్లను ప్రారంభించనున్న సీఎం

- పంపిణీకి సిద్ధంగా 15,660 ఇండ్లు

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని కొల్లూరు ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఈనెల 22న (గురువారం) సీఎం కేసీఆర్ ప్రారంభిం చనున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర ఉన్నతాధికారులు, కలెక్టర్ శరత్ తదితరులు మంగళవారం డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. కాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నివసిస్తున్న పేదల కోసం నిర్మించిన కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం అయింది. 15,660 ఇండ్లను ఈనెల 22న గురువారం ఉదయం 11 గంటల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లాంఛనంగా ప్రారం భించి కొంతమంది లబ్ధిదారులకు అందజేయనున్నట్టు అధికారులు తెలిపారు. సుమారు రూ.1355 కోట్లతో 11 అంతస్తుల్లో 15, 660 ఇండ్లను అత్యున్నత ప్రమాణాలతో మోడల్ టౌన్షిప్‌గా నిర్మాణం చేపట్టింది. మొత్తం 145 ఎక రాల్లో నిర్మించిన ఈ టౌన్షిప్ లోని ఒక్కో ఇంటి విస్తీర్ణం 580 చదరపు అడుగులు 117 బ్లాక్ లలో నిర్మించగా మౌలిక వసతుల కల్పనలతో కలిపి ఒక్కో ఇంటి నిర్మాణం కోసం ఖర్చు రూ: 8.65 లక్షలు చేశారు. మొత్తం 7,09,718 దరఖాస్తులు రాగా అందులో 3,54,967 లబ్ధిదారుల దరఖాస్తులు సరైనవని అధికారులు గుర్తించారు. ఇందులో గ్రేటర్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంత మందికి కేటాయిస్తారు అనేది స్పష్టత రాలేదు. లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తి స్థాయిలో కాలేదని అధికారులు చెబుతున్నారు. కాగా ప్రారంభోత్సవం రోజు 5 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేసే విధంగా అధికారులు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.

ప్రథమ చికిత్సతో ప్రాణాలు కాపాడొచ్చు

నవతెలంగాణ-జహీరాబాద్



రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ప్రథమ చికిత్స చేస్తే క్షతగాత్రుల ప్రాణాలను కాపాడవచ్చని డీఎస్పీ వి.రఘు అన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమంగా స్పందించే వారైన.. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న వివిధ వ్యాపార యజమానులు, డాభా నిర్వాహకులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు, చాయ్ హోటళ్ళు, పంచర్ షాప్, పార్కింగ్ నిర్వాహకులు, ఎల్ అండ్ టి పెట్రోలింగ్ సిబ్బంది, మహీంద్రా అంబులెన్స్ సిబ్బంది, పోలీస్ హైవే పెట్రోలింగ్ సిబ్బందితో జహీరాబాద్‌లోని పీవీఆర్ గార్డెన్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సాటి మనిషికి చేయాల్సిన ప్రథమ చికిత్స, సహాయ సహకారాల గురించి తెలియజేశారు.ప్రమాద విషయం సంబంధిత పోలీస్ వారికి తెల్పడం, అంబులెన్స్‌కు 108 ద్వారా కాల్ చేయడం, బాధితుడికి నీళ్ళు అందించడం లాంటి వాటిపై అవగాహన కల్పించారు. బాధితుడు రోడ్డు పై ఉంటే.. అతడిని, అతని వాహనాన్ని రోడ్డు పక్కకు తరలించడం చేయాలన్నారు. బాధితుడి రక్త సంబధీకులకు ప్రమాద వివరాలు తెలుపడం, ప్రమాదం జరిగిన మొదటి గంటలో దగ్గరలోని ఆస్పత్రికి చేరే విధంగా కృషి చేయడం గురించి వివరించారు. ఇలా చేస్తే చాలా వరకు ప్రమాదాల్లో మరణాలను తగ్గించవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి స్పృహలో ఉన్నాడో లేదో.. జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ శేషు, బృందం సాయంతో వారికి తెలియజేశారు. సీపీఆర్ ఎలా చేయాలో ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు. కేసులో తిరగాల్సి వస్తుందని భయపడకూడదని, మీరు ఆసక్తిగా ఉంటేనే కేసుల్లో సాక్షులుగా పెడతామని.. లేనియెడల కేసుకు మీకు ఎలాంటి సంబంధం ఉండదని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ భూపతి, పరమేష్ సిఐలు, శ్రీకాంత్, కాశీనాథ్, సురేష్, కాంతరావు ఎస్సైలు, డాక్టర్ శేషు పాల్గొన్నారు.

భూ సమస్యలను వెంటనే పరిష్కారించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ధరణిలో పేరుకుపోయిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతుసంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో దాదాపు 5 వేల పైగా ధరణి భూ సమస్యల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి రైతులు పదులసార్లు కలెక్టర్ కార్యాలయం చుట్టూ, మీ సేవవాల చుట్టూ తిరుగుతున్నార న్నారు. దీనికోసం రెండు, మూడు సార్లు దరఖాస్తులు పెట్టు కుంటున్నారన్నారు. దరఖాస్తు చేసినప్పుడల్లా రూ.1300 నుంచి 2000 వరకు ఖర్చులు అవుతున్నాయన్నారు. అయినా సమస్యలు పరిష్కారం కావట్లేదని.. పాసుబుక్కులు రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. కాబట్టి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ధరణి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య, ఉపాధ్యక్షులు బి.యాదవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గుర్తింపు లేకుండా నడుస్తున్న రావూస్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో గుర్తింపు లేకుండా నడుస్తున్న రావూస్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.సురేష్, నరసింహరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో డీఈవో సూపరిండెంట్‌కి వినతిపత్రం అందజే శారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ గుర్తింపు లేకున్నా.. డిడిగ్ మల్కాపూర్, చింతల్ గ్రామ పరిధిలో రావుస్ సీబీఎస్ఈ పేరుతో పాఠశాలలు నడిపిస్తు న్నారన్నారు. ఇలాంటి పాఠశాలల మూలంగా భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. రావుస్ స్కూల్‌కి జిల్లా వ్యాప్తంగా ఎక్కడా గుర్తింపు లేదని.. అయినప్పటికీ యథేచ్ఛగా స్కూల్స్ నడిపిస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాన్నారు. అలాగే తల్లిదండ్రులు కూడా అనుమతులు లేని పాఠశాలల్లో పిల్లలని చేర్పించి మోసపోవద్దన్నారు. జహీరాబాద్ పట్టణంలో ప్రైవేట్ యజమాన్యానికి సపోర్టుగా ఎంఈఓ వ్యవహరించడం సరైంది కాదన్నారు. నిర్లక్ష్యంగా వ్యహరి ంచిన జహీరాబాద్, కొండాపూర్ ఎంఈఓలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గంజి హర్షిత్, డివిజన్ నాయకులు నవీన్,సుధాకర్, జగన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కంకోల్ బాలుర వసతి గృహంలో ఖాళీలు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని కంకోల్ బాలుర వసతి గృహం (హాస్టల్)లో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు ఖాళీలు ఉన్నాయని.. ఉచిత అడ్మిషన్లు కూడా ప్రారంభం అయ్యాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వసతి గృహ సాంకేతిక అధికారి దుర్గేష్ సూచించారు. ఈ వసతి గృహంలో అన్ని సౌకర్యాలతో పాటు మూడో తరగతి నుండి పదో తరగతి విద్యార్థులకు ట్యూటర్స్‌తో ట్యూషన్ చెప్పిస్తారన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ ఉంటుందన్నారు. కాబట్టి ఈ వసతి గృహం ప్రవేశం కోరుకునే విద్యార్థులు తమ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రం, జిరాక్స్ కాపీలు, పాఠశాల బోనఫైడ్, మూడు ఫోటోలు తీసుకుని రావాలన్నారు.

ఆకాశం వైపు.. అన్నదాత చూపు

- వారం క్రితమే విత్తనాలు విత్తి.. వానల కోసం ఎదురుచూపులు
- చినుకు కూడా లేకపోవడంతో ఆందోళనలో రైతన్న
- వేల సొమ్ము భూమిలో ఉన్నదని ఆవేదన

నవతెలంగాణ-మునిపల్లి

సాగుకు సమయవడంతో.. వానలు లేకున్నా కార్తి దాటొద్దనే ఉద్దేశంతో పలువురు రైతులు వారం రోజులు క్రితమే విత్తనాలు విత్తారు. రేపో మాపో వానలు పడక పోతాయా అనే ఆశతో వేల సొమ్మును భూమిలో దాచారు. అయితే ఈసారి రుతుపవనాలు సుమారు రెండు వారాలు ఆలస్యమవడంతో.. విత్తనాలు నాటిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమిలోని విత్తనాలు దెబ్బతింటాయేమోనని వాపోతున్నారు. ఒకవేళ వర్షాలు ఇంకా ఆల స్య మైతే ఘోరంగా నష్టపోయే అవకాశం ఉందని భయపడుతున్నారు.

రూ.60 వేల విలుగ గల విత్తనాలు విత్తి..



మండలంలోని మేళ సంఘం గ్రామానికి చెందిన మల్లెపల్లి యాదయ్య సుమారుగా 30 ఎకరాల పత్తి సాగు కోసం రూ.60వేలు వెచ్చించి 60 ప్యాకెట్ల పత్తి విత్తనాలు విత్తినాడు. విత్తిన నాటి నుండి వర్షం లేకపోవడంతో తీవ్రంగా ఆందోళన చెందుతున్నాడు. ఇంకా వర్షాలు పడకపోతే సుమారుగా ఒక్క లక్ష ముప్పది వేల నష్టం వస్తుందని భయపడుతున్నట్టు చెప్పారు.

విత్తిన విత్తనాలను పరిశీలిస్తూ ఆవేదన..



అదే గ్రామానికి చెందిన దూదేకుల బాబు మియా సుమారుగా 15 ఎకరాల పత్తి సాగు కొరకు ముప్పది వేల విలువగల విత్తనాలు నాటాడు. నాటి నుంచి వర్షం లేకపో వడంతో ఆకాశం వైపు దిగాలుగా చూస్తున్నాడు. ప్రతీరోజు పొలానికి వెళ్లి భూమిలో వేసిన విత్తనాలను పరిశీలిస్తూ బాధపడుతున్నాడు. వాతావరణ శాఖ వారు ఇదివరకే 18,19 తేదీల లోపు వర్షాలు పడతాయని ప్రకటన చేయగా రైతులు సంతోషించారు.. కానీ నిన్న మరోమారు రెండ్రోజుల ఆలస్యంగా వస్తాయని చెప్పడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీలల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలి

మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు



నవతెలంగాణ-మెదక్ టౌన్ : రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీలల్లో యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, రాష్ట్రంలో, దేశంలో త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని మహిళ కాంగ్రెస్ రాష్ట అధ్యక్షురాలు సునితరావు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలనను తరిమికొట్టడానికి మహిళలు, యువత పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ పోటీలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, పీసీసీ నాయకులు ఆవుల రాజీ రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, పల్లె రాంచాందర్ గౌడ్, శంకర్, శ్రీనివాస్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి, పద్మ సదా లక్ష్మి, మంజుల, లక్ష్మి, వసంత, పద్మ, అనిత, గౌరమ్మ, విజయలక్ష్మి, సుజాత, మల్లమ్మ, శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3



మెదక్

బుధవారం 21 జూన్ 2023

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ : పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇమాంపూర్ గ్రామానికి చెందిన చెట్లపల్లి బిక్షపతి కుటుంబానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేతుల మీదుగా బిక్షపతి భార్య అనితకు ప్రమాద బీమా రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరికి పార్టీ ఆపద సమయంలో అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకురాలు ఆకాంక్ష రెడ్డి భాస్కర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి పల్లెల రవీందర్ గుప్తా శ్రీకాంత్ రెడ్డి సత్యనారాయణ భూపాల్ రెడ్డి స్టేషన్ సురేష్ శశి భూషణ్ రెడ్డి నేత మహేందర్ రెడ్డి షీలా యాదగిరి వి భూ లింగం ప్రశాంత్ సీఎం రెడ్డి స్వామి అనిల్ సాయి పోచమ్మ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెరువులో దూకి మహిళా ఆత్మహత్య



నవతెలంగాణ - నిజాంపేట

చెరువులో పడి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేట మండల కేంద్రానికి చెందిన గుడ్ల లక్ష్మి (50) కుమారుడు రంజిత్ (27)కు పెళ్లి సంబంధాలు రాకపోవడంతో మనోవేదనకు గురైంది. ఈ మేరకు సోమవారం రాత్రి కుటుంబ సభ్యులతో భోజనం చేసి పడుకోగా ఉదయం లేచి చూసేసరికి ఆమె కనిపించకపోవడంతో ఆచూకీ కోసం వెతుకుతుండగా మల్కా చెరువులో ఒక ఆడ శవం ఉన్నదని స్థానికులు తెలియజేయడంతో చెరువులో నుంచి శవాన్ని బయటకు తీసి చూడగా గుడ్ల లక్ష్మిగా గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచనామా నిమిత్తం రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మృతురాలి భర్త శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ : కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని శాలిపేట దర్గా వద్ద మంగళవారం చోటు చేసుకుంది. హవేలీ ఘనపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన రాగి శెట్టి సాయికుమార్ (28) మంగళవారం తన కుటుంబంతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయాడు. హవేలీ ఘనపూర్ మండలం సాలిపేట దర్గా వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు. మృతుని బావమరిది భరత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఈత పాఠశాలలో ముందస్తు యోగ డే వేడుకలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/ మనోహరాబాద్

జూన్ 21 అంతర్జాతీయ యోగా డే సందర్భంగా తూప్రాన్ గీతా స్కూల్లో ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు "యోగా డే" ఆకారంలో కూర్చుని యోగా విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు యోగా వల్ల కలిగే లాభాలను తెలియజేసి విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరు యోగాను ఆచరించాలని దాంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని సూచించారు


ఉన్నత విద్యకు విరాళం



నవతెలంగాణ-పాపన్నపేట

పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన పొడ్చన్పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని దివ్యకు మంగళవారం విరాళం అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు దేవయ్య ప్రత్యేక చొరవ తీసుకుని దాతలు, ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థిని ఉన్నత చదువుల కోసం రూ.1,54,839లు విరాళాలు సమకూర్చారు. సంబంధిత నగదును బ్యాంకులో డిపాజిట్ చేసి ఆ పత్రాలను మంగళవారం పొర్చనపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని దివ్యకు అందించారు. సర్పంచి కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కిషన్, ఉపాధ్యాయులు భవానీప్రసాద్, శ్రీలక్ష్మి, వెంకటేశం, తదితరులున్నారు.

హెూంగార్డ్ నరసింహులుకు ఘన సత్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

గత 32 సంవత్సరాలుగా పోలీసు శాఖకు హెూంగార్డుగా సేవలందించిన డి.నర్సింలు రిటైర్మెంట్‌ను పురస్కరించుకొని, యస్.పి.టి. ఉషావిశ్వనాథ్ డి.నర్సింలు, అతని సతీమణి విజయలక్ష్మిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉషా విశ్వనాథ్ మాట్లాడుతూ పోలీసు శాఖకు అనుబంధంగా ఉన్న స్వచ్ఛంద సంస్థ హెూంగార్డ్ వ్యవస్థ అని అన్నారు. ఈ హెూంగార్డ్ వృత్తిలో డి.నర్సింలు గత 32 సంవత్సరాల క్రితం భర్తీ అయిన పోలీసు శాఖకు డ్రైవర్‌గా ఎనలేని సేవలను అందించారన్నారు. నేటితో అతని వయస్సు 60 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా హెూంగార్డు వృత్తి నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. హెూంగార్డ్‌గా నర్సింలు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నానన్నారు. పోలీస్ శాఖ తరపున అతనికి, అతని కుటుంబానికి ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.లు రామరావ్, డానియేల్, హెూంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దమ్మయ్య మృతికి కారణమైన ముగ్గురు రిమాండ్ తరలింపు

మెదక్ డీఎస్పీ సైదులు



నవతెలంగాణ-హవెలిఘనపూర్

మంత్రాల నేపంతో వృద్ధుడిపై దాడి చేయగా చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో దమ్మయ్య మృతి చెందిన సంఘటనకు కారకులైన నిందితులను మెదక్ డిఎస్పీ సైదులు ఆధ్వర్యంలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మెదక్ డిఎస్పి సైదులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో ఔరంగాబాద్ గ్రామానికి చెందిన సంగెపు దమ్మయ్యను ఆ గ్రామానికి చెందిన వారు కస్తూరి రమేష్, బుడ్డ రాజు, భీమరి సురేష్‌లు మంత్రాలు చేస్తున్నావని నిందిస్తూ ఈ నెల 9వ తేదీన గ్రామంలో దాడి చేశారు. మృతుని కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ ఘటనలో గాయపడి చికిత్స పొందుతూ ఈ నెల 18వ తేదీన దమ్మయ్య మృతి చెందాడు. ఈ నేపథ్యంలో దమ్మయ్య మృతికి కారకులైన నిందితులను డిఎస్పి సైదులు ఆధ్వర్యంలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగంలో సమాజంలో మంత్రాలు అనే మూఢనమ్మకాల ముసుగులో మగ్గిపోవడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ విజయ్, ఎస్సై శేఖర్ పోలీసు సిబ్బంది జయానంద్ రాజు తదితరులు ఉన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

టీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ సవాల్



నవ తెలంగాణ-టేక్మాల్

పది సంవత్సరాలుగా టేక్మాల్ మండలంలో ఏమి అభివృద్ధి చేశారో చూపించాలని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ సవాల్ విసిరారు. టీఆర్ఎస్ పార్టీ వాళ్లు సవాళ్లను స్వీకరించి సమయం, తేదీని ఖరారు చేస్తే ఆధారాలతో చర్చకు సిద్ధంగా వస్తానని సవాల్ విసిరారు. మంగళవారం టేక్మాల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాల కంటే ముందు వేసిన తారు రోడ్లు మాత్రమే ఉన్నాయని, ఇప్పటికి వాటి మరమ్మతులు చేయకపోవడం విచారకరమన్నారు. టేక్మాల్ నుంచి ఎల్లుపేట వెళ్లే రోడ్డును మరమ్మత్తులు చేయకపోవడం ప్రజలకు రాకపోకలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. శంకరంపేట నుండి నార్సింగ్ వరకు వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసమైనప్పటికీ దానిని నిర్మించకపోవడం ఆయన స్థానికతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ కిషన్ ,సాయిలు ,కాంగ్రెస్ మండల యువజన నాయకులు సంగమేశ్వర్ గౌడ్ ,షేక్ మజార్ ,మహేష్ రెడ్డి ,సత్యనారాయణ, అంబయ్య శ్రీనివాస్ రెడ్డి, సర్వం మల్లేశం ,లక్ష్మణ్, రాజా గౌడ్ సేవాలాల్ ,అనిల్ ,భక్తుల కిషోర్,లు ఉన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి
- గ్రామపంచాయతీల భవన నిర్మాణాలకు శంకుస్థాపన



నవ తెలంగాణ-నర్సాపూర్

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించిన సీఎం కెసిఆర్ ప్రభుత్వం అధిక నిధులను కేటాయిస్తోందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, రాష్ట్ర లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని సికింద్లాపూర్, చెన్నాపూర్, రూప్లతండా, సీతారాంతండా, టిక్యాదేవమ్మగూడెం, దంతాన్ పల్లి, చెంది, బొజ్యతండా, బిక్య తండా, భీమ్లాతండాలలో నూతనంగా గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు ఒక్కో పంచాయతీ భవన నిర్మాణానికి ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలు మంజూరయ్యాయని, తొందరలోనే వాటి పనులు పూర్తి చేయాలన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తమవంతు సహకారం తప్పకుండ అందిస్తామన్నారు. అంతకుముందు చెన్నాపూర్, గోమారం గ్రామాలలో బ్రిడ్జిలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ప్రధానకార్యదర్శి రాజశేఖర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు రవి నాయక్, సికింద్లాపూర్ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, చెన్నాపూర్ సర్పంచ్ బోళ్ల భారతి బిక్షపతి, దంతాన్ పల్లి సర్పంచ్ కన్నారం దుర్గేష్, పెద్దగొట్టిముక్ల సర్పంచ్ చంద్రకళ శ్రీశైలం, చెంది సర్పంచ్ ఉమాఅనిల్ ప్రసాద్ రెడ్డి,గోమారం సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, రూప్లతండా సర్పంచ్ రాంసింగ్ నాయక్, సీతారాంతండా సర్పంచ్ సోని రవి నాయక్, కొంతాన్ పల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నవాబ్ పేట్ సర్పంచ్ అశోక్ రెడ్డి, బిజిలిపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మీ బాలపోచయ్య, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీటీసీలు ఇందిరా శ్రీనివాస్, సులోచన ధర్మారెడ్డి, నువ్వుల దశరథ, మర్రి సత్తిరెడ్డి,మండల పారిశుధ్య కమిటీ చైర్మన్ బోళ్ల ఆంజనేయులు, వాకిటి వీరారెడ్డి, రాంచంద్రం గౌడ్, హనుమంతరెడ్డి, నర్సింహా రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులచే గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను, దుస్తులను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. సాంస్కృతి కార్యక్రమాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన బాలికలకు సర్పంచ్ మన్నేమహాదేవి, ఉప సర్పంచ్ అంజనేయులు గౌడ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పల్లెపాటి స్వామీలు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో వచ్చిన సమూల మార్పులను ప్రజాప్రతినిధులు గుర్తు చేశారు. మనబడి కార్యక్రమంతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి, విద్య కమిటీ చైర్మన్‌లు స్వామి, మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చంద్రం, మల్లికార్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను, వరండాను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్ల లో వివిధ ప్రభుత్వాలు వచ్చినా సాధించని ప్రగతి, ఈ తోమిదేళ్లలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నదని, అన్ని రంగాలలో సాధించిన విజయాలు చెప్పడానికే ఒక్కో రంగంపై 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. తెలంగాణ వచ్చాక మన ఊరు మన బడి ద్వారా కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే విధంగా 12 కాంపోనెంట్ పనులను చేపట్టి కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తూ,సుశిక్షితులైన ఉపాధ్యాయులచే బోధన చేస్తున్నామని అన్నారు. రెండు అదనపు తరగతి గదులు, వరండా నిర్మించుటకు ప్రముఖ పారిశ్రామికవేత్త సుభాష్ రెడ్డి రూ.30 లక్షలు ఇవ్వడం ముదావహమన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మన ఊరు మన బడి క్రింద జిల్లాలో 15 పాఠశాలలను అన్ని వసతులతో ప్రారంభించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తున్నందున చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ రాజ్ ఈ ఈ సత్యనారాయణ రెడ్డి, డీఈఓ రాధాకిషన్, ఎంఈఓ నీలకంఠం, ఎంపిపి శేరి నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు యామి రెడ్డి, సరిత సాయా గౌడ్, సంధ్యరాణి సాయిలు, కిషన్ నాయక్, లింగం, ఎంపిటిసి సభ్యులు జ్యోతి సిద్ధి రెడ్డి, స్వప్న దుర్గారావు, నాయకులు మేకల సాయిలు సతీష్ రావు, బాలరాజ్ ,రామచంద్ర రెడ్డి, బిక్షపతి రెడ్డి బాబు రాజు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

9 సంవత్సరాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి

మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

తెలంగాణ వచ్చిన 9 ఏళ్లలో అన్ని రంగాలలో వృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచామని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం హవేళిఘనాపూర్ మండలంలో వాడి, రాజీపేట్ కొత్తపల్లి కప్రాయపల్లి గ్రామాలలో పర్యటించారు. వాడి గ్రామంలో దాత సహకారంతో రూ.30 లక్షల వ్యయంతో మండల పరిషద్

విద్యార్థిని విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాశాఖ దినోత్సవం ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో ఉన్న హై స్కూల్ మండల స్థాయి విద్యాసంస్థలలో విద్యార్థి దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బండ పోసాని పల్లి గ్రామంలో తిరుమల నారాయణరెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ పేరు మీదుగా స్థానిక సర్పంచ్ నరేందర్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ అనంతరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులను పుస్తకాలను అందజేశారు కొప్పులపల్లి గ్రామంలో మన ఊరు మనబడి కింద నిర్మించిన అదరపు తరగతి గదులు ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడారు. విద్య ఉంటే ఏదైనా సాధించవచ్చన్న సంకల్పంతో విద్యాలయాలకు పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందం ఎంపీడీవో వెంకన్న లక్ష్మమ్మ అంగన్వాడి టీచర్లు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కోహీర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం కోహిర్ మైనార్టీ రెసిడెన్షియల్ 1 బాలికల హాస్టల్‌లో ప్రధాన ఉపాధ్యాయురాలు అలియా ఫరీదా జాతీయ పతాకావిష్కరణ కావించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ రాజ్ సెక్రటరీ లక్ష్మణాచారి, డిప్యూటీ సర్పంచ్ మోహిసీన్‌లు హాజరయ్యారు. ఉపన్యాసపోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కొండాపూర్ మండలంలోని గుంతపల్లి గ్రామంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూపీఎస్ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది బడిబాటను నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్, సర్పంచ్ సుమిత్రమ్మ, ఉపసర్పంచ్ రాములు, ఎస్ఎంసీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, గాగ్రామ పెద్దలు రమేశ్ పంతులు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.














నవతెలంగాణ-నిజాంపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిజాంపేట మండల వ్యాప్తంగా విద్య దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మాదిరిగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ అనూష, స్కూల్ చైర్మన్ బక్కోళ్ల బాగులు, పాఠశాలను అడాప్టెడ్ దాత పంజా మహేందర్, ప్రముఖ సంఘ సేవకులు మాజీ ఎంపీటీసీతమ్ముళి రమేష్, ఉపాధ్యాయులు అరుణ, విజయ,వినయ్ కుమార్,వినోద్, శ్వేత,బాల్ లక్ష్మి,పావని,ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-రేగోడు : మండల కేంద్రమైన రేగోడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, టెస్ట్ బుక్కులు పంపిణీ చేసినట్లు పాఠశాల చైర్మన్ బస్వరాజ్, ప్రధానోపాధ్యాయులు అంజిబాబు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం అంజిబాబు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా జాతీయ పతాకావిష్కరణ కావించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నర్సింలు, ఉపాధ్యాయులు నవీన్, సందీప్, అశోక్, సిఆర్పి సంతోష్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచి చదువులతోనే పిల్లల భవిష్యత్తు

నవ తెలంగాణ-నర్సాపూర్

మన పిల్లలకు మంచి చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పోతులబోగూడ, దంతాన్ పల్లి, అల్లీపూర్ గ్రామాలలో మనఊరు-మనబడి నిధులతో సుందరీకరించిన పాఠశాలలను మంగళవారం ప్రారంభించారు. సందర్భంగా పోతులబోగూడ గ్రామంలో సర్పంచ్ ఎడ్ల హరికిషన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ 12 కంపొనెంట్స్‌తో మనఊరు - మనబడి పథకం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలను సుందరీకరించడం జరుగుతుందన్నారు. దశాబ్ది ఉత్సవాలలో విద్యా దివస్ జరుపుకుంటున్నామని, అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు 15 పాఠశాలలను ప్రారంభించుకున్నామన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశ్యంతో మనఊరు - మనబడి నిధులతో కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ పాఠశాలలను నవీకరిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యాబోధన సరిగా చేస్తున్నారో లేదో తల్లిదండ్రులు ఎస్ఎంసీ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోతులబోగూడ పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ మనం ఎంత ఉన్నత పదువులు పొందిన, ఎంత ఎత్తుకు ఎదిగిన అది గురువులు చూపిన మార్గమేనన్నారు. చదువులలో పోటీతత్వం పెరిగిందని, అందుకు తగ్గట్టుగానే సీఎం కెసిఆర్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి మనఊరు - మనబడి పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తోందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేయకుండా ప్రతి ప్రభుత్వ పాఠశాలను సీఎం కెసిఆర్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థిని కూడ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె సూచించారు.

జిల్లా కలెక్టర్ రావడం సంతోషకరం



శివ్వంపేట మండలంలోని పోతులబోగూడ గ్రామానికి ఎప్పుడు కూడ జిల్లా కలెక్టర్ రాలేదని, మొట్టమొదటి సారిగా తన హయాంలో గ్రామానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా రావడం సంతోషంగా ఉందని సర్పంచ్ ఎడ్ల హరికిషన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్,పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,ప్రధానకార్యదర్శి రాజశేఖర్ గౌడ్,పీఆర్ డిప్యూటీ ఈఈ రాధిక, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీవో తిరుపతి రెడ్డి, ఎంఈఓ బుచ్చనాయక్, సర్పంచులు కన్నారం దుర్గేష్, బోళ్ల భారతి బిక్షపతి, శ్రీనివాస్ గౌడ్, గొల్ల చంద్రకళ శ్రీశైలం, రాంసింగ్ నాయక్, ఏనుగు సుధాకర్ రెడ్డి,అశోక్ రెడ్డి, సోని రవి నాయక్, ఎంపీటీసీలు ఇందిర శ్రీనివాస్, సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ మొలుగు నాగేశ్వరరావు, నాయకులు హన్మంత్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడితో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్





విద్యార్థులు చదువులపై ప్రత్యేక దృష్టిని పెంచాలని, చదువులతోనే భవిష్యత్తు ఉంటుందని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ , రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భాషా బోయిన చంద్రశేఖర్ ముదిరాజులు పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్య దినోత్సవాన్ని నిర్వహించారు ఉదయాన్నే ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాలను ఎగురవేసి విద్యార్థులతో గ్రామాలలో పెద్ద ఎత్తున ర్యాలీలను నిర్వహించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అనువుగా ఉండే విధంగా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నట్టు తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంతో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని హంగులను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు విద్యార్థులు కేవలం చదువు పైనే ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నత్తి లావణ్య మల్లేష్ ముదిరాజ్ ఎంపీ ఓ లక్ష్మీ నరసింహులు పాఠశాల హెడ్ మాస్టర్లు సత్యం గ్రామ కార్యదర్శి శంకర్ గౌడ్‌లతోపాటు విద్యార్థులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ రేఖల హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతజిగూడలో సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్‌ల ఆధ్వర్యంలో గ్రామంలోని పాఠశాల నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి పాఠశాలలో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



గ్రంథాలయానికి పుస్తకాలు అందించడం అభినందనీయం



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రభుత్వ పాఠశాల గ్రంథాలయానికి సొంత ఖర్చులతో కౌన్సిలర్ వరాల కవిత సురేష్ పుస్తకాలు అందించడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో విద్య దినోత్సవం సందర్భంగా 8వ వార్డ్ లోని ఇందిరా నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో నూతన గ్రంథాలయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ నూతన గ్రంథాలయనికి 800 పాఠ్య పుస్తకాలను కౌన్సిలర్ వరాల కవిత సురేష్ రూ 21 వేలు వెచ్చించి తన స్వంత నిధులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, కౌన్సిలర్ పూర్ణిమా యాదవ్ ,రాహుల్ రెడ్డి, ప్రవీణ్ , లక్ష్మణ్ , అజ్జు శ్రవణ్, సాయి, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయానికి రూ.50 వేలు విరాళం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి రూ. 50వేలు విరాళం అందించినట్లు మెదక్ డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అందజేశారు. మంగళవారం ఆయన నివాసంలో విరాళాన్ని దాచారం గ్రామ మాజీ ఎంపీపీ చిన్న మల్లయ్య, మాజీ సర్పంచ్ రాంరెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎల్లమ్మ తల్లి దయవల్ల ఉన్నత పదవుల దరిచేరి ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగిందని వారితో గుర్తుకు చేశారు. సీఎం కేసీఆర్ హరిత తెలంగాణ కావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని గ్రామస్తులతో అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో సీఎం కేసీఆర్ ను గెలిపించుకోవాలన్నారు. అందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రభుత్వ న్యాయవాదులకు అభినందనలు



నవ తెలంగాణ -గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వ న్యాయవాదులు పాశం కృష్ణారెడ్డి, డిఎల్ పాండు ముదిరాజ్లను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు నాచారం లక్ష్మి నరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ తెలిపారు. ఉద్యమ సమయంలో చేసిన సేవలను గుర్తుంచుకొని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ప్రభుత్వ లాయర్లుగా పని చేసే విధంగా నియమించారని మంగళవారం చెప్పారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

సర్కారు విద్యకు జీవం పోసిన సీఎం కేసీఆర్



నవ తెలంగాణ -గజ్వేల్

సర్కారు విద్యకు సీఎం కేసీఆర్ జీవం పోశారని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో విద్యా దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తర్వాత జాతీయ జెండా ఎగరేశారు. ప్రధానోపాధ్యాయులు కరీమొద్దీన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, యూనిఫామ్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విద్యార్థులకు పంపిణీ చేశారు. గ్రామాలలో పేద మధ్య తరగతి వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ సంతోష్, ఉపాధ్యాయులు జావెదున్నిసా, దయనంద్, హాఫిజ్ బాలు చరణ్, రామకృష్ణ, విజయలక్ష్మి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పద్మ, శ్రీనివాస్, నరేష్ కుమార్, కవిత, మహేందర్, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్ష



నవ తెలంగాణ కొండపాక

కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ సిద్దిపేట కోర్టు మెజిస్ట్రేట్ ఆర్డర్ జారీ చేశారని ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష, మరొకరికి రెండు రోజులు జైలు శిక్ష, బహిరంగ ప్రదేశంలో మద్యపానం సేవిస్తూ పలుమార్లు దొరికిన ఒక వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష విధించారని తెలిపారు. ముగ్గురిని సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

కుల సంఘాలకు మంజూరు కాపీల అందజేత



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట మంత్రి క్యాంప్ ఆఫీసులో నంగునూరుకు చెందిన వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా కుల సంఘాల అధ్యక్షులకు సాంక్షన్ ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. (1) శాలివాహన సంఘం, (2) రాంనగర్ గంగిరెద్దుల సంగం కాలనీ వాళ్లకు, (3) నంగునూరు బాలాజీ ఆటో యూనియన్, (4) వైశ్య సంఘం, (5) కాశ తుర్క సంఘం (6) నంగునూరు పీర్ల మసీదులకు నిధులు మంజూరు చేశారు. ఒక్కో సంఘానికి 10 లక్షల చొప్పున ఇచ్చారు. మండల మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, నంగునూరు సర్పంచ్ చౌడుచర్ల మమత జయపాల్ రెడ్డి , సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ , కో ఆప్షన్ సభ్యుడు ఎం.డి. రహీం పాల్గొనగా,కుల సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు, అందరు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చింతల కిష్టయ్య, ఆకుబత్తిని రాము, గౌరబోయిన స్వామి, చెలికాని మల్లేశం,గాడి పల్లి రాజేందర్ రెడ్డి,కుల సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

వీధి కుక్కల దాడితో మేకలు మృతి



నవ తెలంగాణ మిరు దొడ్డి

కొండాపూర్ గ్రామంలో సోమగల భాస్కర్‌కు చెందిన 10 మేకలపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలతోనే తాను సాగుచేసిన నాలుగైదు ఎకరాల వరి పూర్తిగా దెబ్బతిని ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్నాడు. దాని నుండి పూర్తిగా కోల్కొక ముందే పిచ్చి కుక్కలు 10 మేకలను చంపేయడంతో తీవ్ర మనస్థాపానికి గురై కన్నీరు మున్నీరవుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రాజు కుటుంబానికి చెందిన మేకలను సైతం వీధి కుక్కలు చంపివేశాయి. గ్రామాలలో వీధి కుక్కల ఇబ్బందులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.

నిప్పు.. ముప్పు



- రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం
- వరి కొయ్యలు కాల్చడంతో పర్యావరణానికి హాని
- సహజ లవణాలు కోల్పోతున్న భూములు
- చోద్యం చూస్తున్న వ్యవసాయాధికారులు
- మండిపడుతున్న రైతు సంఘాల నాయకులు

నవతెలంగాణ దుబ్బాక రూరల్

రైతులు వానాకాలం పంట (ఖరీఫ్) సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా వరి కొయ్యలకు నిప్పంటిస్తున్నారు. వరి కొయ్యలు కాల్చి వేయడం వల్ల భూమిలో ఉండే సహజమైన లవణాలతో పాటు వానపాములు మరణిస్తున్నాయి. దీంతో వర్మి కంపోస్ట్ మారే భూమి అలాగే ఉండిపోతుంది. పశుసంపద ఉన్న వారు గడ్డిని సేకరిస్తుండగా మిగతా వారు అలాగే పొలంలో వదిలేస్తున్నారు. తదుపరి పంటకు పొలాన్ని సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యలతో దహనం చేస్తున్నారు. అన్నదాతలకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించకపోవడం మూలంగానే 'భూసారానికి ముప్పు' ఏర్పడుతుందనీ రైతు సంఘాల నాయకులు అంటున్నారు.

కాలం మారినా అవగాహన అంతంతమాత్రమే

సిద్దిపేట జిల్లా ఉమ్మడి దుబ్బాక మండలంలో 30 గ్రామాలకు కలిపి ఒక వ్యవసాయాధికారి, 4 గ్రామాలకు కలిపి క్లస్టర్ పరిధిలో 11 రైతువేదిక నిర్మాణం కాగా.. 11 మంది ఏఈవోలు గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. రోజురోజుకు సాంకేతిక టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న సమాజంలో కాలానికి అనుగుణంగా మార్పులు వస్తున్నాయి. గతంలో వరి పంటను కొడవళ్లతో మొదళ్ల దాక కోసేవారు. కోత తరువాత గడ్డిని పశుగ్రాసం కోసం కుప్పలు కుప్పలుగా నిల్వ చేసేవారు. క్రమంగా సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ వాడకం పెరగడం వల్ల పశువుల సంఖ్య తగ్గడంతో పాటు కూలీలకు పని లేకుండా పోతుంది. చేనుల్లో మిషన్‌తో వరి కోతలు చేయడంతో కొయ్యలు పెద్దగా మిగిలి పోతున్నాయి. పొలం దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయన్న నెపంతో వరి కొయ్యలతో పాటు గడ్డిని సైతం పొలంలోనే కాలుస్తున్నారు. దీంతో భూమిలో సహజ సిద్ధంగా ఉండే నత్రజని, ఫాస్పరస్ వంటి పోషకాలు తగ్గుతున్నాయి. ఫలితంగా పంట దిగుబడిపై ప్రభావం పడుతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు మంటలో కాలిపోవడంతో పంటకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటున్నాయి. వరి కొయ్యలను కాల్చడంతో ఒక్కోసారి జీవరాసులు ప్రాణాలకు హాని జరిగే అవకాశాలు ఉంటాయి. పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, తొండలు, పశు పక్ష్యాదులు చనిపోయే ప్రమాదం ఉంది. తద్వారా ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాలగట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణం దెబ్బతింది. గాలి, నేల కలుషిత మవుతుంది. పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. సాంకేతిక టెక్నాలజీ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న సమాజంలో కాలానికి అనుగుణంగా మార్పులు వస్తున్నాయి. ఐతే మండలంలో వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమవుతూ.... కేవలం జీతాల కోసం పని చేస్తున్నారా అన్న సందేహాలు రైతుల్లో తలెత్తుతున్నాయి. ఇకనైనా అధికారుల్లో చలనం వచ్చి రైతులకు అవగాహన చేసి భూసార పరీక్షలపై దృష్టి పెడతారో లేదో చూడాలి.

రైతులు అవగాహన కల్పించాలి



వరి కొయ్యలు కాల్చడంపై రైతు సోదరులకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పించాలి. ఈ విషయాన్ని ఏఈఓలు గ్రామ పంచయతీలు, క్లస్టర్ పరిధిలోని రైతు వేదికల్లో నిర్వహించే సమావేశాల్లో రైతులకు తెలియజేయాలి. వరి కొయ్యలు కాల్చడం వల్ల ఎంతో నష్టం, దిగుబడి కూడా తగ్గిపోయి రాబోయే కాలంలో భూమి దేనికి పనికిరాకుండా పోతుందనే విషయాన్ని రైతులకు అర్థమయ్యేలా వివరించాలి.

- అందే రాజిరెడ్డి రైతు సంఘం నాయకులు, గ్రామం నగరం , మండల అక్బర్ పేట భూంపల్లి

భవిష్యత్ పంటలకు దెబ్బ



సాగు పంటలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారు. యాసంగి కోతలు ముగిసి నెలలు గడుస్తున్నాయి. ప్రస్తుతం రైతులంతా ఖరీఫ్ సాగుపై దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో అవగాహన లేక రైతులంతా వరి కొయ్యలు అంటిస్తున్నారు. ఇలా చేస్తే భూమిలోని లవణాలు శాతం తగ్గి భూమి పనికిరాకుండా పోతుంది. క్రమంగా భూమి సారవంతాన్ని కోల్పోయి భవిషత్‌లో పంటలు దెబ్బతిని దిగుబడి తక్కువ వచ్చే అవకాశం ఉంది. రైతులు నష్టపోకుండా అధికారులే అవగాహన కల్పించాలి. రైతుల పొలాల్లో భూసార పరీక్షల చేయించాలి. ఆ రిపోర్ట్ ఆధారంగా ఏయే పంటలు వేయాలో చెప్పాలి.

- చల్లా తిరుపతిరెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

మహారాష్ట్రలో నీళ్లకు కోతలు.. తెలంగాణలో నీళ్లు ఫుల్

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మహారాష్ట్రలో నీళ్ల లేక కోతలు విధిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో మండుటెండల్లో నీళ్ల ఫుల్‌గా మత్తడి దుంకుతున్నాయని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో రోడ్ల నిర్మాణానికి పనుల శంకుస్థాపన, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవం సందర్భంగా అటవి శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొక్క నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 70 ఏండ్ల కాంగ్రెస్ పరిపాలనలో రైతులు, ప్రజలు సాగునీరు, తాగునీరు వంటి సమస్యతో బాధపడ్డారన్నారు. మహారాష్ట్రలో ప్రజలకు అందించే తాగునీటికి కూడా కోతలు విధిస్తున్నారన్నారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంతో జరిగేవా అన్నారు. కాళేశ్వరంతో ఎన్నడూ నిండని చెరువులను కూడా నేడు ఎండల్లో మత్తడులు పోంగడం కళ్లముందే ఉందన్నారు. ఈ సారి వర్షాలు ఆలస్యం అయినప్పటికీ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, మరెన్ని రోజుల్లో మళ్ళీ రంగనాయక సాగర్ను నిండుకుండలా మార్చి రైతులకు సాగునీరు అందించాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశాడన్నారు. పుల్లూరు గ్రామంలో నేడు రూ. 9 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా అడవిశాఖ అధికారి శ్రీనివాసులు, సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ లక్కర్స్ ప్రభాకర్ వర్మ, వైస్ ఎంపీపీ యాదయ్య, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు మోహన్ రెడ్డి, సర్పంచులు పల్లె నరేష్ గౌడ్, వీణ దశరథం, ఎంపిటిసి లతా వెంకట్, ఉపసర్పంచ్ ప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఒగ్గు మురళి, ఏఎంసీ డైరెక్టర్ నక్క రాజేందర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధు లు తదితరులు పాల్గొన్నారు.





కాళేశ్వరం జలాలతో సాగు తాగు నీరు

నవతెలంగాణ-నంగునూరు

నాడు త్రాగడానికి నీరు లేక ఇబ్బంది పడ్డామని నేడు కాళేశ్వరం జలాలతో సాగు, తాగునీరును అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అప్పలాయచెరువు గ్రామంలో పంచాయతీ భవనం, మహిళా సమైక్య భవనం, ఓపెన్ జిమ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పలాయ చెరువు గ్రామం మీదుగా మగ్దుంపూర్ నుండి వెంకటాపూర్ వరకు నూతనంగా నిర్మించిన రహదారిని, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, రెడ్డి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు రోడ్డు లేక ఆర్టీసీ బస్సు కూడా రాక ఇబ్బంది పడ్డామన్నారు. నేడు అప్పలాయ చెరువు గ్రామానికి అన్ని గ్రామాల నుండి రోడ్ల సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రత్యేక గ్రామ పంచాయతీ చేశామని చెప్పారు. గ్రామం చిన్నది అయినా అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. నూతనంగా రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశామన్నారు. రూ.2.88 కోట్లతో మగ్దుంపూర్ నుండి అప్పలాయ చెరువు మీదుగా వెంకటపూర్ వరకు నిర్మించిన రహదారి, ముదిరాజ్ సంఘ భవనం, రెడ్డి సంఘ భవనాలు ప్రారంభించుకున్నామన్నారు. నర్మెట-పాలమాకుల మధ్య కోటి రూపాయలతో చక్కటి రహదారి నిర్మించుకున్నామన్నారు. అప్పలయ చెరువు గ్రామంలో మిగిలి ఉన్న సీసీ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.నాడు మూడు ఎకరాలు ఉన్న రైతు ఒక ఎకరం పండించడానికి సాగునీరు అందుతాయో లేదా అని భయపడేవారన్నారు. నేడు ఒక గుంట కూడా ఎండకుండా నీళ్ల ఇస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో యాసంగిలో 703 కోట్ల రూపాయల విలువైన 3 లక్షల 40 వేల టన్నుల వరిధాన్యాన్నీ 81 వేల మంది రైతులు పండించారన్నారు.ఇప్పటికే 654 కోట్ల రూపాయల ధాన్యం డబ్బులను రైతుల ఖాతాలో వేశామని మరో 49 కోట్ల రూపాయల డబ్బులను రెండు మూడు రోజుల్లోవేస్తామన్నారు. ఈసారి ఇంకా వర్షాలు పడలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రంగనాయక సాగర్ ని రెండు టీఎంసీల నీటితో నింపి చెరువులను, కుంటలను ఆ నీటితో నింపుతామన్నారు. రైతులు వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయాలని సూచించారు.తక్కువకాల పరిమితిలో పండే పంటలను వేయాలని చెప్పారు.ఎకరానికి లక్ష యాభై వేల రుపాయాలు వచ్చే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,జడ్పీటీసీ తడిసిన ఉమా,మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గట్టు మల్లవ్వ,ఉప సర్పంచ్ సాయి రెడ్డి,గట్టు శ్రీనివాస్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు



నవ తెలంగాణ కొమురవెల్లి

అయినా పూర్ గ్రామంలో కి మిషన్ భగీరథ నీళ్ల రాక గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని సర్పంచ్ చెరుకు రమణారెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామస్తులతో కలిసి ఓవర్ హెడ్ ట్యాంక్ పైన నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలాపున తపాస్ పల్లి రిజర్వాయర్ ఉన్న తాగునీటి కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి అధికారులు పుష్కలంగా మిషన్ భగీరథ నీళ్ల వస్తున్నాయని మభ్యపెడుతున్నారని గ్రామంలో నాలుగు పంపుసెట్ల ద్వారానే నీళ్ల అందిస్తున్నామని వివరించారు. పంపు సెట్ల కరెంట్ బిల్లు గ్రామపంచాయతీ నుంచి చెల్లిస్తున్నామని పలుమార్లు మండల సర్వసభ్య సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని, ఇటీవల జిల్లా కేంద్రంలో ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు తీసుకున్న సందర్భంగా మంత్రి హరీష్ రావు దృష్టి కి తీసుకువెళ్లిన వెంటనే అధికారులను ఆదేశించారని అయినా మిషన్ భగీరథ జిల్లా మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వెంటనే మిషన్ భగీరథ నీటి సమస్యను తీర్చకపోతే గ్రామస్తులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతానని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దండు రవీందర్, కర్రెల ఎల్లయ్య, కొమ్ము రాములు, కొమ్ము కనకయ్య, దండు ఎల్లం, దండు రవి, తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని కనీస వేతన రూ.26,000 లు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం నంగునూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ప్రభాకర్ రావుకు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకురాలు బాలనర్సవ్వ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికులకు పీఆర్సీ అమలు చేసిన ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ కార్మికులకు మాత్రం పీఆర్సీ అమలు చేయకపోవడం కార్మికుల కష్టాన్ని కాలరాయడమేనని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే జులై 6 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి,దేవవ్వ, నర్సింలు, మండల గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బాణామతి కేసులో నిందితుల అరెస్టు



నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట మండలంలోని కొల్కూర్‌లో బాణామతి చేస్తున్నారనే నెపంతో దాడి చేసిన వారిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు డీఎస్పీ డీఎస్పీ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మంగళవారం ఆయన వెల్లడించారు. కొల్కూర్ గ్రామంలోని దళిత కులానికి చెందిన ముత్తంగి అమృత, ఆమె భర్త యాదయ్య, ఆమె అక్క కోవూరి శ్యామమ్మలు గ్రామంలో బాణామతి, చేతబడులు చేస్తున్నారని ఆరోపిస్తూ ఈ నెల 17న సరగల్ల శివయ్య, కోవూరి లక్ష్మణ్, కోవూరి కుమార్, గడ్డం పెంటయ్య ముత్తంగి బాగప్ప, బేగరి కుమార్, గడ్డం శ్యామల, గడ్డం ఆగమ్మలు వారిపై చర్చి వద్ద చెట్టుకు కట్టేసి కర్రలతో కొట్టారు. మధ్యాహ్నం 1.30 గంటలకు గ్రామ పంచాయతీ వద్ద చెట్టు కట్టేసి కర్రలతో తీవ్రంగా కొట్టారు. బూతు మాటలు తిడుతూ ముత్తంగి అమృత, ఆమె భర్త యాదయ్య ఆమె అక్క కోవూరి శ్యామమ్మలను హత్య చేయడానికి ప్రయత్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు సదాశివపేట పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం నిందితులను పూర్తి స్థాయిలో విచారణ చేయగా నేరం అంగీకరించారు. వెంటనే నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఈ మేరకు న్యాయమూర్తి నిందితులకు రిమాండ్ విధించారు.

అర్హులందరికీ డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

డబుల్‌బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య



నవ తెలంగాణ- గజ్వేల్

'గజ్వేల్ పట్టణంలో చేసిన సర్వే సమగ్రంగా లేదు. అనర్హుల పేర్లు తొలగించాలి. అర్హుల పేర్లు చేర్చి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి' అని డబుల్‌బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో డబుల్‌బెడ్ రూమ్ సాధన కమిటీ సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం 2250 మందికి ఇచ్చిన సర్టిఫికెట్లను రద్దు చేసి మీకే ముందుగా ఇస్తామని తెలిపి వారిని ఎంపిక చేయకుండా సొంత బిల్డింగులు, జాగాలున్న వారిని ఎంపిక చేసి పేదలని మోసం చేశారని ఆరోపించారు. సర్వేలో ఒకే కుటుంబం నుంచి ముగ్గురు నలుగురిని ఎంపిక చేయడంతో పాటు మరణించిన వారిని కూడా ఎంపిక చేసి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా గతంలో ఇచ్చిన సర్టిఫికెట్లు వారిని ఎంపిక చేసి ఇండ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీ ఐ టీ యూ నాయకులు రంగారెడ్డి డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ నాయకులు పద్మక్క నర్సింలు కవిత మహేందర్ వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

గాగిల్లాపూర్‌లో షార్ట్ ఫిలిం పాట షూటింగ్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఏడుపాయల దుర్గమ్మ పాట చిత్రీకరణ షూటింగ్‌ను మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఏడుపాయల దుర్గమ్మ పాట లో హీరో, ఏలూరు బాబు, హీరోయిన్ జానులూరి లపై ఎంపిపి క్లాప్ కొట్టగా మేక సంతోష్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ దర్శకత్వం చేసి షటింగ్ ప్రారంభించారు, అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు, గతంలో షటింగ్ ల కోసం షార్ట్ ఫిలిమ్స్ కోసం ఆంధ్ర రాష్ట్రానికి వెళ్లి చిత్రీకరించుకునే వాళ్ళని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక గ్రామాలు అందంగా ఉండడంతో గ్రామాలలో షటింగులు ఎక్కువ జరుగుతున్నాయని ఆయన అన్నారు, గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన ఏలూరి కృష్ణ బాబు షార్ట్ ఫిలిమ్స్ లో హీరోగా రాణించడం అభినందనీయమని, ఇలాంటి అవకాశాలు మరెన్నో రావాలని ఆయన కోరారు. సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఉప సర్పంచ్ మేక మాధవి గోపాల్, పిఎసిఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, ఎమ్మార్పీఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు ఏలూరి కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సర్కార్ చదువులకు నూతన ఒరవడి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని అయా గ్రామాల పాఠశాలల్లో విద్యా దినోత్సవ సంబురాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయా పాఠశాలల్లోని విద్యార్థులు ప్రధాన వెదురుతో ర్యాలి నిర్వహించారు.అనంతరం అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు.మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కడగండ్ల కవిత,సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,ఎంపీటీసీ గుభిరే శారద కలిసి డీజీటల్ తరగతుల విద్యా బోధనను ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.చీలాపూర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రాగిజావ కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యా దినోత్సవం సందర్భంగా మండలంలోని అయా పాఠశాలల్లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఎంఈఓ పావని,అయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తన్నపేటలో..

ముత్తన్నపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ అధ్వర్యంలో నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకలు ప్రత్యేకతను చాటాయి.స్వాతంత్ర్య సమరయోదులు మహాత్మ గాంధీ,నెహ్రూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్,భగత్ సింగ్,సుభాశ్ చంద్రబోస్,చంద్రశేఖర్ అజాద్,జ్యోతిరావ్ పులె,సావిత్రి బాయి పులె,తెలంగాణ తల్లి వేషధారణలు విద్యా దినోత్సవ ర్యాలిలో ప్రత్యేకార్షణగా నిలిచాయి.

అక్షరాస్యతతోనే సమాజాభివృద్ధి



నవతెలంగాణ-నంగునూరు

అక్షరాస్యతతోనే సమాజాభివృద్ధి చెందుతుందని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యా దినోత్సవ కార్యక్రమం చేపట్టారు. పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ర్యాలీలు చేపట్టారు. సమాజంలో విద్య ఆవశ్యకతను వివరిస్తూ ప్లే కార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల గుండా ర్యాలీలు నిర్వహించారు.ఏక రూప దుస్తులు, నోట్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. వివిధ గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,వైస్ ఎంపీపీ కర్ణకంటి రేణుక, చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, కోల మహేందర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపల్ కిషన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత



నవ తెలంగాణ - సిద్దిపేట

రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం జరిగిందనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా చేసుకుంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి, వచ్చే ఎన్నికలలో రాహుల్ గాంధీ నాయకత్వం లో కేంద్రంలో , రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర ద్వారా నిజాన్ని నిర్భయంగా చెప్పిన వ్యక్తి రాహుల్ గాంధీని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల యాదగిరి, శెట్టి నరసింహులు, శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట మున్సిపాలిటీకి హరితహారంలో ఉత్తమ సేవా పత్రం



నవ తెలంగాణ - సిద్దిపేట

పర్యావరణ రక్షణ/పచ్చదనం పెంపుకు కృషి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం రవీంద్ర భారతి హైదరాబాద్ లో సిద్దిపేట మున్సి పాలిటీ తెలంగాణకు హరితహారంలో ఉత్తమ సేవా పత్రంను అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి , సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, సామల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

మాజీ ఎమ్మెల్సీ షారుఖ్ హుస్సేన్.



నవ తెలంగాణ-రాయపోల్

మైనార్టీల విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పెద్దపేట వేసిందని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలంలోని సయ్యద్ నగర్ గ్రామాన్ని సందర్శించి గ్రామ యువకులతో మాట్లాడుతూ మైనార్టీలను విద్యాభివృద్ధిలో ముందు ఉంచాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ కార్పొరేట్ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు అత్యాధునిక హాస్టల్ వసతితో సకల సౌకర్యాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. మైనార్టీ యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. మైనార్టీ విద్యార్థిని విద్యార్థులు విద్యారంగంలో ముందుండి మంచి ర్యాంకులు సాధించాలని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా దుబ్బాక నియోజకవర్గంలో అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు జరుగుతున్నాయన్నారు.ఇది చూసి జీర్ణించుకోలేని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తానే చేపట్టినట్లు మాట్లాడుతూ ప్రారంభోత్సవాలు చేస్తూ కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటన్నారు. హామీలను విస్మరించిన బిజెపి పార్టీకి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు కూర్చున్న కొమ్మను నరుకోవద్దని కారు సర్కారు బాటలో నడవాలని సూచించారు. యాప చెట్లు ఎండిపోయిన విధంగానే రాష్ట్రంలో ప్రతిపక్షాల పరిస్థితి అదే తరహాలో ఉందని ఆ పార్టీ నాయకులు మోకాళ్ళ మీద పాదయాత్రలు చేసిన ప్రజలు నమ్మేస్థితిలో లేరని, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూర్, గ్రామ ఉప సర్పంచ్ బాబు, గ్రామ నాయకులు గౌస్, సల్మాన్ ఖాన్, జాయిద్, సలీం, అలీ, హుస్సేన్, వలీ అహ్మద్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

10 జీపీఏ సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-తొగుట

10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఎంపీటీసీ సుతారి లలిత రమేష్ సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్య సంవత్సరంలో ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. మెరుగైన ఫలితాలు సాధించిన ఆచర్ల మహాలక్ష్మి, చిప్ప మనీషా, గడ్డం నరేందర్,పిట్ల ఐశ్వర్య,కడపోల్ల అఖిల,కంచర్ల హాసినిలను ఎంపీటీసీ శాలువతో సన్మానించి, నగదు బహుకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాదించడంతో మన పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయ బృందం,వార్డ్ సభ్యులు మాదాసు అరుణ్, కొంగరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

బీటీ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ-దుబ్బాక

ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పిఎంజీఎస్ వై) నిధులు రూ.4 కోట్ల వ్యయంతో మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం నుంచి దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి మీదుగా మండల పరిధిలోని బల్వంతాపూర్ వరకు నిర్మించిన బిటి రోడ్డును ఎమ్మెల్యే రఘునందన్ రావు మంగళవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ, 2 దశాబ్దాలుగా తీరని బీటీ రోడ్డు సమస్యను తాను గెలిచిన ఏడాదిలోగా పూర్తి చేశానన్నారు.గత 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న బీటీ రోడ్డు సమస్య తీరడం పట్ల ఎమ్మెల్యే రఘునందన్ రావుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఏ.బాలేష్ గౌడ్,సీనియర్ నాయకులు కే.సుభాష్ రెడ్డి,కౌన్సిలర్ మల్లారెడ్డి, పలువురున్నారు.

ఘనంగా విద్యా దినోత్సవం















నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మద్దూరు మండల కేంద్రంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించిన అనంతరం, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ, సిపిఎస్, మోడల్ స్కూల్, పాఠశాలల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ఎంపీటీసీ బోప్ప కనకమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ ఆరిఫ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకన్న, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ స్వప్న, సిపిఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా "విద్యా దినోత్సవ "కార్యక్రమం రామవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ సర్పంచ్ స్వప్న, వార్డు సభ్యులు లింగాల గాలవ్వ, బానోత్ భాస్కర్ నాయక్, విద్యాకమిటి చైర్మన్లు శ్రీనివాస్, కనకయ్య, ఉపాధ్యాయులు కిషన్ నాయక్, వీర ప్రకాష్, శ్రీనివాస్, కలరామ్, తిరుపతి పాల్గొన్నారు. ధర్మారంలో విద్యా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ అనిల్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాలయాలు ప్రగతి పదంలో ముందున్నాయని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలో భాగంగా మంగళవారం గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ పరిదిలోని 5వ వార్డ్ లో గల ఎడ్యుకేషన్ హబ్ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు పిల్లలకు ఉన్నతమైన విద్య అందించాలనే లక్ష్యంతో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలలను మౌలిక సదుపాయాలు భవనాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పాఠశాల మంచి ఫలితాలు సాధిస్తున్నాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, స్థానిక 5వ వార్డ్ కౌన్సిలర్ శీర్ల శ్యామల మల్లేష్ యాదవ్, కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, బొగ్గుల చందు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుక్మిణి మేడం పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పాఠ్య నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

విద్య దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

తెలంగాణ దశబ్ది ఉత్సవాలో భాగంగా ఈరోజు తెలంగాణ విద్య దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డ్ అర్జున్ వాడ కాలనీలో ప్రైమరీ స్కూల్‌లో విద్య దినోత్సవ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ .రాజమౌళి, ఏసిపి మడత రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిన్న పిల్లల మధ్య జాతీయ జెండా ఎగరవేసి, అక్షర విద్యబ్యాసం, చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రోజు పిల్లలకు మిడ్ డే మిల్స్ చేస్తున్న వారికీ సన్మానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ జక్కిఉద్దీన్, స్థానిక 1 వ వార్డ్ కౌన్సిలర్ బొగ్గుల చందు, వార్డ్ ప్రెసిడెంట్ బాకీ స్వామి, సోషల్ మీడియా అధ్యక్షులు ఎండ్. కరీం, అధ్యక్షులు సంగపూరం ఎల్లం, మహిళ అధ్యక్షులు సంగపురం భాగ్య, ఉపాధ్యాయ బృందం, అంగన్ వాడి టీచర్, నాయకులు మైస విజయ్, నరేష్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞాపూర్‌లో ...

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం రోజున ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల గ్రామంలోని కూడలిలో పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మదనాల శ్రీనివాస్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగీత, ఉపాధ్యాయులు ప్రేమలత, వెంకటమ్మ బాలస్వామి,, నీలిమ శాంతాకుమారి, ఖైర్ సా బేగం, విద్యా కమిటీ చైర్మన్ షాదుల్లా పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వర్గల్ ప్రధాన వీధిలో గుండా విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందులో పాఠశాలలో నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమాలను తెలిపే బ్యానర్లు, కార్డులతో ర్యాలీలో ప్రదర్శించారు. ర్యాలీ అనంతరం పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ చేసి, నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులను వర్గల్ మండల అధ్యక్షురాలు లతా రమేష్ గౌడ్, జెడ్పిటిసి బాలమల్లు యాదవ్‌లు ప్రారంభించారు. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకములు, నోటు పుస్తకంలో ముఖ్య అతిథులచే విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి మన ఊరు మనబడి కార్యక్రమం ద్వార ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ వసతులను ఉపాధ్యాయులు రాజశేఖర్ శర్మ, రూపా రాణి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరము 114 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్ష రాయగా 113 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 99.1% ఫలితాలు సాధించినట్లుగా తెలిపారు. అదేవిధంగా మెగా చారిటబుల్ ట్రస్ట్ కు రవికుమార్ అనే విద్యార్థి, శ్రీకాంత్ అనే విద్యార్థి ప్రభుత్వము అందించే సహాయంతో మరొక విద్యార్థికి కార్పొరేట్ కళాశాలలో ఉచితంగా చదివే అవకాశం దక్కినట్టు తెలిపారు. అదేవిధంగా దాదాపు 30 మంది విద్యార్థులకు 9 జీపీఏ వచ్చినట్టుగా తెలియజేశారు ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.

నవ తెలంగాణ-మిరు దొడ్డి

భారాస హయాంలో విద్యా వ్యవస్థ ఎంతో పటిష్టమవుతుందని ఎంపీపీ సాయిలు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి మిరుదొడ్డి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. అనంతరం కస్తూర్బా బాలికల పాఠశాల కళాశాలలో పాఠ్యపుస్తకాలతో పాటు రాత పుస్తకాలను అందజేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం వస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతోపాటు నాణ్యమైన విద్య బోధన అందుబాటులో ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు పౌష్టికాహారముతోపాటు. మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, బారాస నాయకులు లింగం, రాధాకృష్ణ, విద్యాలయ ప్రత్యేక అధికారిని స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.